ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

**Headlines:**

1. అంతర్జాతీయ సినిమా రంగంలో తెలుగు సినిమా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించారు.

3. తిరుమల లడ్డు తయారీలో జంతువుల కొవ్వు వాడుతున్నారన్న ఆరోపణలపై సమగ్ర నివేదిక అందజేయాలని కేంద్ర ఆహార, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశాయి.

4. కొత్తగా వచ్చిన నేర చట్టాలను ఆకళింపు చేసుకుని, నేరస్థులను శిక్షించే బదులు నేరాలను నిరోధించే దిశగా కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందర్ రాయ్ IPS ప్రొబేషనర్ ఆఫీసర్లకు సూచించారు.

**SANJAY JAJU:**

అంతర్జాతీయ సినిమా రంగంలో తెలుగు సినిమా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో సినిమా, గేమింగ్, యానిమేషన్ రంగాలకు చెందిన వివిధ సంస్థలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం సంజయ్ జాజు మాట్లాడుతూ .. “ఆయా రంగాల్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ - ఐఐఐసీని నెలకొల్పి.. ఆయా రంగాల లో నైపుణ్య ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రపంచ దృష్టిని అకర్షించే విధంగా తెలుగు సినిమాల్ని తీస్తున్న చిత్ర బృందాల్ని సంజయ్ జాజు అభినందించారు. సినీ నిర్మాతలను ప్రోత్సహించేందుకు, వారి గౌరవాన్ని నిలబెట్టే వి ధంగా అవసరమైన మద్ధతును కేంద్రం అందిస్తుందని ఆయన చెప్పారు. పైరసీని నిర్మూలించే విధంగా సినిమాటోగ్రఫీ చట్టంలో కేంద్రం మార్పులు తీసుకువచ్చిందని సంజయ్ జాజు వివరించారు. గ్లోబల్ మీడియా, వినోదం, గేమింగ్, కామిక్స్ రంగంలో భారత భాగస్వామ్యాలను గణనీయంగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సంజయ్ జాజు తెలిపారు.---byte

రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, పీఐబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, సీబీఎఫ్ సీ రీజినల్ ఆఫీసర్ షిఫాలీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని జవహార్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఆప్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ లో నిర్వహించిన వేవ్స్ రోడ్ షోలో కూడా సంజయ్ జాజు పాల్గొన్నారు.---- (MSM)

---

**CM-Media:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించారు. సింగరేణి

కార్మికులకు లాభాల్లో వాటా దక్కుతుందని ఆయన హైదరాబాదులో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. దసరా బోనస్ కింద 776 కోట్ల రూపాయలను సింగరేణి కార్మికులకు అందజేస్తామని, ఒక్కో కార్మికుడికి లక్ష 90 వేల రూపాయలు అందుతాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇదే సమావేశంలో తెలిపారు. మొట్టమొదటిసారి కాంట్రాక్ట్ వర్కర్లకు కూడా బోనస్ అందుతుందని ఆయన చెప్పారు. -------------desk

------------------------------

**Laddu-Center:**

తిరుపతి లడ్డూల తయారీలో జంతువు కొవ్వు వాడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర నివేదిక అందజేయాలని కేంద్ర ఆహార శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్రం ఆరోగ్య శాఖా మంత్రి JP నడ్డా ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు భక్తులకు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని, వీటిపై దర్యాప్తు జరిపించాల్సిన అవసరముందని కేంద్ర మంత్రులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు చేసిన ఆరోపణలు తీవ్రమైనవని, వీటిపై లోతైన విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈ వ్యవహారంలో తాను చంద్రబాబుతో మాట్లాడి వివరాలు సేకరించానని జె.పి. నడ్డా తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి నివేదిక అందాక ఆహార భద్రతా ప్రమాణాలను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటామని నడ్డా తెలియజేశారు. . -------------desk

--------------------------------

**<u>BJP-LADDU:</u>**

తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు వాడకం కోట్లాది హిందూ ప్రజల మనోభావాలపైనా విశ్వాసం పైన దాడి అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ముక్తార్ అబ్బాస్ నఖ్వీ

ఈరోజు అన్నారు. ఇటువంటి దారుణానికి పాల్పడ్డ వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టరాదని ఆయన అన్నారు.. ఇది తిరుపతి లడ్డు ప్రసాదం పట్ల ప్రజల విశ్వాసంపై నేరుగా దాడి అని , దోషులను కఠినంగా శిక్షించాలని నక్వీ అన్నారు. -------------desk

----------------------------------

**Mandavya :**

పారా ఒలింపిక్స్ లో పతకాలు సాధించిన క్రీడాకారులను, STC హైదరాబాద్ అంతర్జాతీయ ఛాంపియన్లను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖా మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య ఈరోజు సత్కరించారు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన STC అథ్లెట్లతో ముచ్చటించారు. స్టేడియంలోని శిక్షణా కార్యక్రమాలను, ఇతర సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. ---------- MSL

-------------------------

**హన్మకొండ- బైట్:**

కేంద్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో కీలక నిర్ణయాలు తీసుకుందని కాకతీయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. టి. శేషు అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం కేంద్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ తయారు చేసినట్లు 100 రోజుల పాలన రుజువు చేస్తుందని ఆయన హన్మకొండ ఆకాశవాణి ప్రతినిధి సౌమ్యతో అన్నారు. ------------బైట్

PTC

--------------------------------

**NPA-MoS Home:**

కొత్తగా వచ్చిన నేర చట్టాలను ఆకళింపు చేసుకుని, నేరస్థులను శిక్షించే బదులు నేరాలను నిరోధించే దిశగా కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందర్ రాయ్ 76వ RR బ్యాచ్ పాసింగ్ అవుట్ IPS ప్రొబేషనర్ ఆఫీసర్లకు సూచించారు. పెను సవాలుగా మారిన సైబర్ క్రైమ్ ను ఎదుర్కొనేందుకు IPS ఆఫీసర్ ట్రైనీలు సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ సమీపంలోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో జరిగిన పాసింగ్ అవుడ్ పరేడ్ అనంతరం మంత్రి ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, పోలీస్ టెక్నాలజీ మిషన్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించామని, IPS ప్రొబేషనర్లు వాటిని సమూలంగా నాశనం చేసేందుకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం రెండు వందల ఏడుగురు ట్రైనీలు బేసిక్ కోర్సు శిక్షణ ముగించుకున్నారు. వీరిలో 188 మంది IPS అధికారులు కాగా, 19 మంది భూటాన్, మాల్దీవ్స్ వంటి విదేశాలకు చెందిన ప్రొబేషనర్లు. వీరిలో 58 మంది మహిళలు ఉన్నారు. ---------- MSL

-------------------------

**BRS COMMITTEE:**

గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాల గురించి అధ్యయనం చేసేందుకు బీ ఆర్ ఎస్ పార్టీ ముగ్గురు సభ్యుల నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆరోగ్య , వైద్య సేవల పరిస్థితిని అంచనా వేసేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రితో పాటు రాష్ట్రంలో ఇతర ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రులు అన్నిటిలో వైద్య సేవలను పరిశీలించి నాణ్యతను నిర్ధారించేందుకు ఈ కమిటీ లోతుగా అధ్యయనం

జరుపుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు తెలియజేశారు. మాజీ ఆరోగ్య మంత్రి డాక్టర్ టి రాజన్న , కోరుట్ల ఎమ్మెల్యే సీనియర్ వెన్నెముక నిపుణుడు డాక్టర్ కె సంజయ్, వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం ఆనంద్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ------------DESK

----------------------------

**Viswakarma:**

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం దేశంలోని సంప్రదాయ కళాకారులు, హస్త కళా నిపుణులకు సాధికారత కల్పించే దిశగా ముఖ్యమైన అడుగు అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరుగుతున్న జాతీయ PM విశ్వకర్మ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థ- NSTIలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎందరో విశ్వకర్మల ఉపాధిని మెరుగుపరచడంలోను, భారతీయ వారసత్వ సంపదను పరిరక్షించడంలోను ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని రాజేందర్ కొనియాడారు. -------MSL

----------------



**UPSC:** Hyderabad District Collector Anudeep Durisetty has instructed officials to ensure that the Union Public Service Commission Civil Services Main exams shall be conducted peacefully. The collector made a surprise inspection of the examination centre of Kothi Women's University CollegeThe collector said that 674 candidates appeared for the Paper I

essay exam held this morning at 3 exam centres and 33 candidates were absent.(PTC/HYD) 6

**LADDU- CENTER :** Union food minister Pralhad Joshi and health minister JP Nadda have sought a detailed report on the allegations of animal fat being used for the preparation of Tirupati laddus. They called for an investigation based on the allegations made by Andhra Pradesh chief minister Chandrababu Naidu, a claim that has sparked concern among devotees. Joshi said, whatever the Andhra chief minister has said is a matter of serious concern and detailed enquiry is required and the culprit should be punished. Union health minister JP Nadda stated that he spoke to Andhra Pradesh CM N Chandrababu Naidu after getting information about animal fat in Tirupati laddus and took details from him. He said, Suitable action will be taken as per the food safety standards after examined the report from AP Government. (DESK) 11

**NPA-MoS HOME:** Union Minister of State for Home, Nityanand Rai today asked the 76th RR Batch passing out IPS probationer officers to understand the new criminal laws and work towards preventing the crime instead of punishing criminals. Observing that cybercrime has emerged as a major challenge, the minister asked the IPS officer trainees to lead the endeavour to address the challenge with technical expertise. Addressing them after reviewing the passing out parade at the Sardar Vallabh Bhai Patel National Police academy near Hyderabad, he said Cyber forensic lab, Police Technology Mission and other initiatives have been taken by the Union Home Ministry to strengthen the police system. Observing that terrorism and left-wing extremism have almost been eliminated, he asked the young IPS probationers to be firm against them to root out completely.The Parade marked the culmination of basic course training for

207 officer trainees, including 188 IPS officers and 19 foreign officers from countries like Nepal, Bhutan and others, with a notable 58 lady officers among them.MSL14



**BJP-LADDU:** Senior BJP leader Mukhtar Abbas Naqvi, today said, the use of animal fat in the iconic Tirupati laddu is an attack on the faith of millions of people, and whoever is found guilty of desecration must not be spared. He said this is a direct attack on people's faith and those responsible must be punished. (DESK) 4

**DISCOMs:** Telangana's power distribution companies (DISCOMs) have proposed a tariff hike in their Annual Revenue Requirement (ARR) for the fiscal year 2024-25, aimed at generating Rs 1,200 crore to help cover a significant revenue gap of Rs 14,222 crore. The remaining deficit of Rs 13,022 crore is expected to be covered by state government subsidies. The total ARR for the 2024-25 financial year is calculated at Rs 57,857 crore, while the expected revenue stands at Rs 44,835 crore, leaving a substantial revenue shortfall. The proposed Rs 1,200 crore tariff hike is intended to partly reduce this gap.High Tension (HT) consumers are expected to see a significant hike in both energy and fixed charges. For those with loads at 33 kV and 132 kV or above, charges will align with those for 11 kV consumers. Fixed charges for HT consumers are set to increase from Rs 475 to Rs 500 per kVA.For Low Tension (LT) consumers, no energy charge increase has been proposed. However, those consuming more than 300 units will see a rise in fixed charges.(DESK) 14

**BRS COMMITTEE:** A three member fact finding committee has been formed by the BRS party to study the maternal and infant mortalities at

Gandhi Hosptial and also to analyse the present state of Health care services available in Govt Hospitals across Telangana State. BRs working President Taraka Rama Rao said, in addition to Gandhi Hospital, the fact finding committee will also take a deep dive to access the quality of Health care facilities available to the poor in other major government Hospitals . Three physicians including former Health Minsiter Dr. T Rajaiha , Senior Spine Specialist and MLA Koretla Dr. K Sanjay and Vikarabad BRS MLA DR. M Anand have been made members of the committee. DESK 9



**VISWAKARMA:** Malkajgiri MP Eetala Rajender today said the Pradhan Mantri Vishwakarma scheme represents a significant step towards empowering traditional artisans and craftspeople in India. He was speaking at an event held at National skill Training Institute (NSTI), in Hyderabad on the sidelines of National 'PM Vishwakarma' Programme in Maharashtra's Wardha today. Highlighting the benefits of PM Vishwakarma Rajender said this scheme has become a game-changer for the livelihoods of many Vishwakarma’s and the preservation of India's rich cultural heritage. He informed that PM Vishwakarma implementation in Telangana is showing a promising progress, with substantial enrolment and training activities conducted across the state. He said that Maximum enrolments received from Telangana from Tailors. Thus, PM Vishwa karma is empowering traditional artisans and craftspeople by providing modern tools training and financial assistance to enhance their livehoods. PM Vishwakarma

certificates to the eligible beneficiaries have also been distributed on the occasion. Chairman of National Skill Training Institute G.R Surya Raj, National Instructional Media Institute, Director K.Srinivasa Rao among others also present. ----MSL 16

**I&B SECRETRY:** Union Information and Broadcasting secretary Sanjay Jaju today said in the govermment is working to significantly increase India's participation in Global Media, entertainment, gaming and the Comics sector in the coming days. Speaking to media, after conducting 1st deliberations under waves create in India challenge with delegates form entertainment industry and production offices in Hyderabad today, he mentioned that the government is offering several incentives to enhance India's contribution to the global AVGC sector which will create many job opportunities by utilising India's potential.(SB/TELUGU)

Meanwhile Sanjay Jaju also participated int he waves road show organised at the Jawarhalal Nehru University of architecture and fine arts at Masab tank in Hyderabad. He created awareness among students on the World audio visual entertainment Conference 2025 and waves summit 2025. University vice chancellor and special Chief Secretary to the government Jayesh Rajan and Senior officials of NFDC were present. MSM/MSL 15



**WEATHER:** Thunderstorm accompanied by lighting and gusty winds speed ranging from 30 to 40 KMPH is likely to occur at isolated places in Telangana during next three days. The Meterological Centre said that the southwest monsoon has been weak in Telangana. Meanwhile a low pressure area is likely to form over the Northwest and adjoining west central Bay of Bengal 23rd of this month. DESK5

**KAMAREDDY:** In Kamareddy district, 351 paddy procurement centres will be setup from 2nd week of October. District collector Ashish Sanghwan said 23 paddy procurement centres will be setup under the IKP and 328 under cooperative societies. PTC/RS 3

**MANDAVIYA:** Union minister of Youth affairs and sports Dr. Mansukh Mandaviya today honoured Paralympics medallists and international champion athletes of current year of STC Hyderabad at a programme held at Gachibowli stadium. He interacted STC athletes on this occasion. He inspected facilities and training facilities at the Stadium. MSL 5

**JUDICIAL CUSTODY:** Tollywood Choreographer Jani Master accused of sexual assault was sent to 14 day judicial custody today he has been shifted to Chanchalguda jail. He was booked under POCSO ACT for sexual assaulting a minor dancer in 2019 when she was 15 now the victim filled a complaint on 11th of this month at Raidurgam police station in a sealed cover. DESK 5

**BHATTI REVIEW:** Deputy Chief Minister Bhatti vikramarka said the Srisailam left canal tunnel (SLBC) project would be completed in the next two years. Speaking at a review meeting along with Legislative council Chairman Gutta Sukhendar Reddy and ministers Komatireddy Venkatareddy and Uttam Kumar Reddy after inspecting the Srisailam tunnel works, Bhatti Vikramarka said that if the tunnel is dug at the rate of 400 meters for month, Rs. 14 crore will be required and steps will be taken to complete the entire tunnel construction in 20 months. He said the State government has taken a police decision to complete the projects which are in final stages of compression in the next 5 years on a priority basis . PTC/NLG 10

-

-



**REVANTH CASE:** the Supreme court today refused to transfer the cash for vote case of 2015 against Telangana Chief Minister Revanth Reddy from ACB court to Telangana High Court as sought by the petitioner BRS MLA G.Jagdish Reddy. As there was no evidence of interference by the Chief Minister in the case, the Supreme court has refused to entertain the petition. DESK 5

**CM MEDIA:** Chief Minister Revanth Reddy announced Dusshera bonus to Singareni workers. Addressing media in Hyderabad , the Chief Minsiter said the Singareni workers will get share in profits . Participating in Media conference along with Chief minister the Deputy Chief Minister Bhatti Vikramarka said that Rs. 796 crores will be distributed as bonus among singareni workers and for average each worker will get Rs. 1.9 lakh bonus. He also said that for the first time bonus will be paid to contract workers also. DESK 7

**HEADLINES**

1. Secretary of Union Information & broadcasting Ministry Sanjay Jaju said government working to significantly increase India's participation in Global media, entertainment, gaming and comics sector.
2. Chief Minister Revanth Reddy announced Dusshera bonus to singareni workers.
3. Union Food & Health ministry have sought a detailed report on the allegations of animal fat being used for in the preparation of Tirumala laddus.

4. Union Minister State for Home Nityanand Rai asked IPS probationer officers to understand the new Criminal laws and work towards preventing crime.

**ORDER** – I&B SECRETARY, CM MEDIA – LADDU CENTRE – BJP LADDU – MANDAVIYA – **BREAK** – NPA MOS HOME – BRS COMMITTEE – VISWAKARMA – REVANTH CASE - JUDICIAL CUSTODY – BHATTI REVIEW – KAMAREDDY – UPSC - WEATHER – DISSCOM – OTHER ITEMS IF ANY....